డిగ్రీ అడ్మిషన్లకు నేడే ఆఖరు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కేశవరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపు కోట పట్టణ కేంద్రం గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేందుకు విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుచున్నవని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ కేశవ తెలిపారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కళాశాలకు హాజరైతే ఉచితంగానే రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈనెల 25తో ముగుస్తుందని తెలిపారు. తమ కళాశాలలో బిఎ పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, బీకాం జనరల్, బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ కెమిస్ట్రీ, బిఎస్సి మ్యాథమెటిక్స్ కోర్సులు కళాశాలలో అందిస్తున్నామని తెలిపారు కావున విద్యార్థినీ విద్యార్థులు ఈ నెల 25 లోపల తమ జిస్ట్రేషన్ OAMDC వెబ్సైట్ నందు చేసుకోవాలని తెలిపారు.

కేజీబీవీ విద్యార్థులకు డాక్టర్ డి దివ్యభారతి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో కుమ్మర పేటలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో చదువు తున్న విద్యార్థినులకు తెర్లాం పిహెచ్‌సి వైద్యాధి కారిని డాక్టర్ డి దివ్యభారతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మికి ఆమె సూచించారు. విద్యార్థిను లకు ఇటీవల జ్వరాలు రావడంతో ఈ వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గంగు నాయుడు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వలసబాట పడుతున్న కూలీలు

దత్తిరాజేరు, గరివిడి మండలాలకు తరలివెళుతున్న వైనం...
కూలీలకు ఉపాధినిస్తున్న ఖరీఫ్ పనులు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలంలో పలు పంచాయతీల్లో ఇటీవల కురిసిన వర్షాలకు వరి ఉబాలు పనులు పూర్తి కావటంతో స్థానికంగా కూలి పనులు లేక కూలీలు వలసబాట పడుతున్నారు. గత వారం రోజులు నుండి కురిసిన వర్షాలకు లంకిపేట, బోడందొరవలస, చినమంత్రి పేట, గర్భాం, నరసయ్యపేట, బైరీపురం, గొట్టిపల్లి, మెరకముడిదాం, సోమలింగాపురం తదితర గ్రామా ల్లో వరి ఉబాలు పనులు సుమారుగా అయిపో యాయి. అందువల్ల గ్రామాల్లో ఉపాధి పనులు కరువయ్యాయి. దీంతో మహిళలు, పురుషులు కూలీ లు పక్క గ్రామాలతో పాటు ప్రక్క మండలాలు గరివిడి, దత్తిరాజేరు మండలాలకు కూలి పనులు కోసం ఆటోలు, ద్విచక్ర వాహా నాలపై వెళుతున్నారు. అక్కడ ట్రాక్టర్ యజ మానులకు భలే గిరాకీ ఉంది. గంటకు వెయ్యి రూపాయలు చొప్పున రైతులు చెల్లిస్తున్నా ట్రాక్టర్లు దొరకటం గగనమవుతుంది. అలాగే మహిళా కూలీలు ఒక జట్టుగా ఐదుగురు లేక పదిమంది ఏర్పడి రైతుల వద్ద వరి ఆకు తీతకు, ఉడుపునకు మగతాను ఒప్పుకొని పనులు చేయిస్తున్నారు. ఇలా మగతా పనులు చేయటం వల్ల ఒక్కో మహిళా కూలీకి రోజుకు రూ.700ల నుండి వెయ్యి రూపాయిల వరకు ఆదాయం లభిస్తుంది. అలాగే మగవారికి కూడా ఆరు వందలు నుండి ఏడు వందలు వరకు కూలి లభిస్తుంది. స్థానికంగా పనులు లేక గర్భాం, నరసయ్యపేట, లంకిపేట, బోడం దొరవలస, బైరీపురం గ్రామాలకు వలస పోతున్నారు. ఈ ప్రాంతాల్లో ఖరీఫ్ లో కూలీలకు మంచి గిరాకీ ఏర్పడిందని చెప్పవచ్చు. ఏది ఏమైనా ఇక్కడ పనులు లేక వలస పట్టడం ఒకింత బాధ కలుగుతున్న పొట్టకూటికోసం తప్పటం లేదని కూలీలు చెబుతున్నారు.

తల్లికి వందనం హామీ పై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కోండ్రు

విశాలాంధ్ర-రాజాం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కొ క్కటిగా నెరవేరుస్తున్నారని తాజాగా మూడవ రోజు నిర్వహించిన అసెంబ్లీ సమావేశంలో మంత్రి నారా లోకేష్ తల్లికి వందనం పథకంపై ఇంట్లో ఎంత మంది ఉంటే పిల్లలు ఉన్నా అందరికీ రూ 15 వేలు చొప్పున తల్లికి వందనం అమలుచేస్తామని స్పష్టం చెయ్యడం పై మాజీ మంత్రి టీడీపీ రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ హర్షం వ్యక్తం చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థల్లో చదువుతున్న ప్రతీ విద్యార్థికి అమలు చేస్తామని ఎలాంటి కోతలు లేకుండా రూ 15 వేలు ఇస్తామనడం పై విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవన్నారు. దీనిపై త్వరలో విధివిధానాలు విద్యాశాఖ మంత్రి ఖరారు చేస్తారన్నారు. ఇచ్చిన మాట తప్పే వ్యక్తి జగన్ రెడ్డి, ఇచ్చిన మాటపై నిలబడే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో అమ్మఒడి పేరుతో అమ్మలను మోసం చేశారని, వారికి ఇవ్వాల్సిన నగదులో జగన్ రెడ్డి కోతలు పెట్టారని ధ్వజమెత్తారు. ఇకనైనా వైసీపీ నేతలు తల్లికి వందనం పథకంపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలన్నారు.

ఐదేళ్ల జగన్ పాలన దోచుకోవడం, దాచుకోవడమే

మాజీ ప్రభుత్వ విప్ గద్దె బాబురావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: జూలై 24. గడిచి పోయిన ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దోచుకోవడం దాచుకోవడం లక్ష్యంగా పని చేసిందని తెలుగుదేశం పార్టీ మాజీ ప్రభుత్వ విప్ గద్దె బాబురావు అన్నారు. బుధవారం చీపురుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు ఐదేళ్ల వైఎస్ఆర్ సిపి పాలనలో ప్రజలు ప్రత్యేక నరకాన్ని చూడడంవల్లే నరకాసుర వదను తమ ఓటుతో గుణపాఠం చెప్పి జగన్ కి సరైన తీర్పుని రుచి చూపించారన్నారు. రాష్ట్ర ప్రగతిని పదేళ్లు వెనక్కు తీసుకు వెళ్లిన జగన్ కి రాజ్యాంగాలు, చట్టాలు, నిబంధనలు హక్కులు, ఇప్పుడు గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువల కోసం మాట్లాడే నైతిక హక్కు జగన్మోహన్ రెడ్డికి లేదన్నారు. ఇసుక గంజాయి డ్రగ్స్ మద్యం,వంటి మాఫియాలతో రాష్ట్రాన్ని అధోగతి చేసిన పాపం జగన్ పాలనలో ప్రతి ఒక్కరికి తగిలిందన్నారు. ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రధానమంత్రి నాయకత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణులు దశలవారీగా ఆంధ్రప్రదేశ్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళు తున్నారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా కేటాయించిన బడ్జెట్లో అమరావతి పోలవరంల అభివృద్ధితో ఆంధ్రప్రదేశ్లో వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేకప్యాకేజీలు ప్రకటించడం హర్షణీయమన్నారు. మహిళలకు స్టాంప్ డ్యూటీ తగ్గించ డంతోపాటు విశాఖ ఉక్కుకి 620 కోట్లు కేటాయించడం అభినందనీయ మన్నారు. పోలవరం ప్రాజెక్టునకు ప్రత్యేక నిధులు కేటాయించడం వల్ల పోలవరం జాతీయస్థాయి గుర్తింపు పొందిందిఅన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన విజయవంతమైందని రాష్ట్రానికి ప్రయోజనాన్ని చేకూర్చిందని ఆయన అన్నారు. చంద్రబాబునాయుడు ఢిల్లీ వెళ్లి ఢిల్లీ పెద్దలను ఒప్పించి రాష్ట్రానికి కావలసిన, వనరులను తీసుకు రాగలిగారని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి రూ.50 వేల కోట్ల అవసరమని రానున్న కాలంలో పూర్తిస్థాయిలో నిధులు తీసుకురాగల సత్తా చంద్రబాబు నాయుడుకు ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకు సామాన్యులకు మధ్యతరగతి కుటుంబాలకు అనుకూలమైన బడ్జెట్ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నిరుద్యోగ యువతకు స్వల్పకాలిక ఉపాది కోర్సులో శిక్షణ

విశాలాంధ్ర-రాజాం: ప్రభుత్వ ఐటీఐ రాజాం నందు నిరుద్యోగ యువతీ యువ కులకు, గృహిణులకు స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశములను మెరుగు పర్చుకొనుటకు డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉచిత స్వల్పకాలిక కోర్సు శిక్షణ తేది: 31-07-2024 నుండి ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ బి. భాస్కర రావు తెలిపారు. ఈ స్వల్పకాలిక కోర్సులో శిక్షణ కొరకు 10వ తరగతి, ఇంటర్మీ డియట్, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినవారు అర్హులు. కావున ఆసక్తి ఉన్న అభ్యర్థులు మీ ఆధార్, 10వ తరగతి మార్క్స్ లిస్ట్ జిరాక్స్, పాసుపోర్టు సైజ్ ఫోటో తీసుకుని రాజాం ప్రభుత్వ ఐ.టి.ఐ.కి రావలెను. ఈ స్వల్పకాలిక కోర్సులో శిక్షణా ఇస్తూ ప్లేస్మెంట్ కూడా చూపించబడతాయని డి.యస్.డి.ఓ.గోవిందరావు తెలియజేయ డమైనది. వివరాలకు 7286642743 (వంశీ కృష్ణ), 8121450657 (శ్రీకాంత్) ను సంప్రదించగలరని ప్రిన్సిపాల్ బి. భాస్కర రావు ప్రకటనలో తెలిపారు.

కేంద్ర బడ్జెట్ లో ప్రత్యేక హోదా ఊసేది?

ఆప్ రాష్ట్ర అధికార ప్రతినిధి దయానంద్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 సంవత్సరానికి సంభందించి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదాతో సహా కీలక అంశాల ఊసే లేదని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కె. దయానంద్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ విభజనతో అన్నివిధాలు గా నష్టపోయిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆ హామీని మరలా విస్మరించిందని, ఉత్తుత్తి హామీలతో పదేళ్లుగా కడుపు నింపే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. బడ్జెట్ లో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేత పైనా, రైల్వేజోన్ పైనా కనీసం ప్రస్తావన లేదని అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు గ్రాంట్‌గా ఇస్తే సంతోషించేవారమని కానీ అప్పుగా ఇవ్వడం, పోలవరం నిర్వాసితులకు పరిహారం విషయంలో స్పష్టత లేకపోవడం చూస్తుంటే రాష్ట్రం పట్ల కేంద్రం ఎంత చిన్న చూపుచూస్తుందో అర్థమవుతుందని అన్నారు. చేతి విదిలింపులు తప్పా మొత్తానికి బడ్జెట్‌తో రాష్ట్రానికి పెద్దగా ఒరిగిందేమి లేదని, కేంద్ర ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా వున్న టీడీపీ ప్రత్యేక హోదాతో సహా కీలకమైన రాష్ట్ర ప్రయోజనాలకోసం కేంద్రంపై ఒత్తిడి తేవడంలో విఫలమయ్యిందని విమర్శించారు.

మంత్రి కొండపల్లిని కలిసిన మాజీ కేంద్ర మంత్రి అశోక్

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర ఎంఎస్ ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను, మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు బుధవారం అమరా వతిలో మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి కార్యాలయం ఉన్న 5 వ బ్లాక్‌లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు పలు విషయాలపై చర్చించారు.

వరిలో కలుపుమొక్కల నివారణపై అవగాహన

విశాలాంధ్ర-జామి: వరి సాగులో వచ్చే కలుపుమొక్కల నివారణకు సంభందించి పలు విషయాలపై రైతులకు వ్యవసాయశాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. మండలంలోని విజినిగిరి గ్రామంలో ఏరువాక వ్యవసాయకేంద్రానికి చెందిన శాస్త్రవేత్తలు ఎం.శ్రీనివాస్, చంద్రశేఖర్ బాబుతోపాటు కొత్తవలస ఎడిఎ ఎల్.విజయ, జామి మండల వ్యవసాయాధికారి పి.కిరణ్‌కు మార్‌లు రైతులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులతో సమావేశమై వరి సాగులో వారికి ఉన్న అనుమానాలను నివృత్తి చేసారు. ప్రధానంగా తాటిపూడికాలువ పరిసర గ్రామాలలో నక్కపూతిక కలుపు నివారణకు రైతులు విప్‌సూపర్ 250ఎంఎల్, ఒక ఎకరాకుఆల్‌మిక్స్8 గ్రాములు కలిపి వరి ఉడిచిన, లేక ఎద జల్లిన20నుంచి 25రోజుల లోపు పిచికారీ చేస్తే కలుపు నివారణ జరుగుతుందన్నారు.

వైకాపా ఢిల్లీలో నిర్వహించిన ధర్నాలో డా.తలే రాజేష్

విశాలాంధ్ర.రాజాం: న్యూఢిల్లీలో వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి బుధవారం నిర్వహించిన ధర్నా లో రాజాం నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో వైకాపా తరపున పోటీ చేసిన డా. తలే రాజేష్ పాల్గొన్నారు. ఆయన మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తో కలిసి ఇరువురు ధర్నాలో ఒకే వరుసలో కూర్చొని ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

అయ్యంకి వెంకట రమణయ్య 134వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-బాడంగి: స్థానిక గ్రంథాలయంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత గ్రంథా లయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య 134 జయంతి సందర్భంగా పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.రవి బాబు మరియు బాడంగి గ్రంథాలయాలధికారి ఆర్. దుర్గా ప్రసాద్ ఆ మహనీయుని చిత్ర పటానికి పూల వేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అయ్యంకీ వెంకట రమణయ్య గ్రంథాలయ గ్రంథాలయోద్యమంలో విశేషమైన కృషి చేశారు .అదే విధంగా గ్రంథాలయ సర్వస్వం అనే మాస పత్రికను ప్రారంభించారు... దీని ద్వారా గ్రంథాలయం యొక్క నేటి సమాజానికి ఎంత అవసరమో తెలియజేశారు .అదే విధంగా గ్రంథాలయం ఉద్యమంతో పాటు బ్రిటిష్ రాక్షస పాలనలో భారతీయ ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తన రచలు ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకొని వచ్చారు గుర్తు చేస్తూ నేటి సమాజానికి గ్రంథాలయం మార్గదర్శిగా ఉంది కావున అందరూ గ్రంథాలయాలను ఉపయోగించుకొని ఉన్నంత స్థితి చేరుకోవాలి కోరారు .ఈ జయంతి కార్యక్రమంలో పాఠకులు,విద్యార్థినీ విద్యార్థులు ఆ మహనీయునికి పూలతో నివాళులు అర్పించారు.

తెర్లాం శాఖ గ్రంథాలయం లో ...

తెర్లాం: తెర్లాం శాఖ గ్రంథాలయం లో బుధవారం ఘనంగా శ్రీ అయ్యంకి వెంకటరమణ జయంతి నిర్వహించడం జరిగింది. స్థానిక గ్రంథాలయ అధికారి సి హెచ్.కృష్ణ మూర్తి ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈయన పద్మశ్రీ అవార్డు గ్రహీత మరియు గ్రంధాలయ పితామహుడు. గ్రందాలయోద్యమం లో విశేషమైన కృషి చేసారు అదే విధంగా గ్రంధాలయ సర్వసం అనే మాసన పత్రిక ప్రారంభించారు దీని ద్వారా గ్రంధాలయం నేటి సమాజానికి ఎంతో అవసరం అని తెలియజేసారు.ఈయన సేవలు మరువలేనివి అని విద్యార్థులకు తెలియజెప్పారు.అనంతరం విద్యార్థులకు మిఠాయులు పంచి పెట్టారు.ఈ కార్యక్రమానికి పాఠకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, షూస్, బెల్టులు పంపిణీ

విశాలాంధ్ర-చీపురుపల్లి : మండలంలోని చీపురుపల్లి ఫైర్‌స్టేషన్ వెనుక భాగమున గల రామాంజనేయ కాలనీ ఎంపియుపి పాఠశాల విద్యార్థులకు టీడీపీ నాయ కులు మాజీ ఎంపీపీ రౌతు కాంతమ్మ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రౌతు కామ నాయుడు తదితరులు స్కూల్ బ్యాగ్స్ షూస్ బెల్ట్‌లను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు ఆదేశాల మేరకు కిట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టామని మాజీ ఎంపీపీ రైతు కాంతమ్మ తెలిపారు. కార్యక్రమంలో రామాంజనేయ కాలనీ ఎంపీ యూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంది గోపి, మండల పార్టీ అధ్యక్షులు రౌతు కామునాయుడు టౌన్ పార్టీ అధ్యక్షులు గవిడి నాగరాజు ,మాజీ టౌన్ అధ్యక్షులు రౌతు నారాయణరావు, వెంపడాపు లక్ష్మణ్ నాయుడు, ఆరతి సాహు, ఇల్లాపు ఆదిబాబు, రామకృష్ణ, అంబల్ ఆది, లెంక లక్షణ, వెంపటాపు శాంతారావు,రౌతు కనకరాజు, పిన్నింటి దుర్గారావు, చిన్న, పిన్నింటి వివేక్, కోలా రాము నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

రాష్ట్రానికి అధిక నిధులు సాధించిన సీఎంకు కృతజ్ఞతలు

గరివిడి మండల టిడిపి నేతలు

విశాలాంధ్ర-గరివిడి: అమరావతి రాజధానికి 2024-25 బడ్జెట్లో కేంద్రం 15 వేల కోట్లు అభి వృద్ధి నిధులు విడుదల చేయటం, ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తికి కేంద్ర ప్రభు త్వం పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు సుముఖత తెలపడం, వైజాగ్ చెన్నై ప్రత్యేక కారిడార్ కు నిధులు మంజూరు, రహదారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం, కేంద్రం నుండి నిధులు విడుదలకి ఎన్డీఏ ప్రభుత్వం మద్దతు ఇవ్వడం ఆంధ్ర రాష్ట్రానికి శుభపరిణామం రాష్ట్ర పునర్ని ర్మాణమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు శ్రమిస్తున్నారు. కావున తెలుగు రైతు సభ్యులు అందరూ నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ పైల బలరాం, గరివిడి మండల టిడిపి అధ్యక్షుడు సారేపాక సురేష్‌కుమార్, వెదుళ్ల వలస గ్రామ మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, టిడిపి నేతలు పాల్గొన్నారు.

మంచి రోజులు వచ్చాయి : కాకర్లపూడి శ్రీనివాసరాజు

విశాలాంధ్ర-భోగాపురం: ఆంధ్ర రాష్ట్రానికి, నెల్లిమర్ల నియోజక వర్గానికి మంచి రోజులు వచ్చాయని జనసేన నాయకులు కాకర్లపూడి శ్రీని వాసరాజు అన్నారు. మండలం లో జనసేన నాయకులతో బుధవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ చీఫ్ విప్‌గా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ని అధినేత పవన్ కళ్యాణ్ నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే మాధవి శాసన సభలో ప్రస్తావించడం శుభపరిణామమని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు ఎన్డీయే ప్రభుత్వం ద్వారా ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మట్టా అయ్యప్ప రెడ్డి, లాయరు సుధాకర్, మండల జనసేన నాయకులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో రోడ్డు లేక ప్రజలు అవస్థలు

- జోరు వానలతో కాలనీ రహదారులన్నీ గుంతలమయం
- మంచినీటి సదుపాయం లేక కిలోమీటర్ దూరంనుండి తెచ్చుకోవాల్సిందే...

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట పట్టణ కేంద్రానికి సంబంధించి గత ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇల్లా స్థలాలు ఎందు ఇల్లు కట్టుకుని నివాసితులై ఉన్నటువంటి ప్రజలకు రోడ్లు లేక అనేక అవస్థలకు గురైతున్నారు గత వారం రోజుల నుండి కురుస్తున్న జోరు వానలకు రహదారులన్నీ గోతులతో మరియు పెద్ద ఎత్తున బురద మట్టితో నిండిపోయాయి అయితే అక్కడ ప్రాంతంలో ఉన్నటువంటి 450 కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నటువంటి ఈ ప్రదేశంలో కొద్దిపాటి వర్షం నీరు చేరిన ద్విచక్ర మరియు త్రీచక్ర వాహనదారుల వాహనాలు ఆ బురద గుంతలలో ఇరుక్కుపోయి రాకపోకలకు పలు ఇబ్బందులకు గురవుతున్నారు మరియు వర్షాకాలం కారణంతో అక్కడ ప్రజలకు మంచినీటి సదుపాయం లేకపోవడంతో కిలోమీటర్ దూరం వచ్చి మంచినీళ్లు తీసుకొని వెళ్లడానికి కూడా అత్యంత కష్టతరం అవుతుందని వాపోతున్నారు,వాహనదారులు మరియు కాలినడక బాటసారులు కాలనీ నుండి బయటకు రావాలంటే ఒక యుద్ధమే చేయాల్సినటువంటి పరిస్థితి నెలకొన్నదని అక్కడి ప్రజలు వాపోతున్నారు. ఈ సమస్యని పరిష్కరించాలంటూ ఈ ప్రభుత్వం ప్రజల కష్టాలను మరియు సమస్యలను గుర్తించి సరైన సదుపాయాలు కల్పించాలంటూ కోరుతున్నారు.

సకాలంలో రుణాలు చెల్లించి నాలుగు శాతం వడ్డీ రాయితీ పొందండి

వీసిబి డైరెక్టర్ కండాపు ప్రసాదరావు

విశాలాంధ్ర-బొబ్బిలి: విశాఖ కోఆపరేటివ్ బ్యాంకులో రుణాల తీసుకున్నవారు సకాలంలో రుణాలు తిరిగి చెల్లించి నాలుగు శాతం వడ్డీ రాయితీ పొందాలని ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కండాపు ప్రసాదరావు పిలుపునిచ్చారు. విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ ఖాతాదారులకు కుటుంబ సభ్యులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేసి డిపాజిట్ దారులకు అధిక శాతం వడ్డీ అందిస్తున్న విశాఖ కోఆపరేటివ్ బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని కోరారు. బుధవారం విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ బొబ్బిలి బ్రాంచి లో గృహ రుణం పొంది సకాలంలో తిరిగి చెల్లింపుల్లో విఫలము కావడంతో విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ నిబంధనల మేరకు రుణము పొందినప్పుడు హామీగా ఇచ్చిన గృహమును వేలం వేశారు. వేలం పాటలో బొబ్బిలికి చెందిన రాయిపు రెడ్డి ప్రవల్లిక, బొత్స కనకరాజు ఇరువురు బ్యాంకు నిబంధనలు పాటించి వేలంపాటలు పాల్గొనడానికి అవసరమైన రుసుము చెల్లించారు. వేలం పేపర్ ప్రకటనలో తెలపబడిన విధంగా బొబ్బిలి విశాఖ ఆపరేటివ్ బ్యాంక్ లో బ్యాంక్ డైరెక్టర్ కండాపు ప్రసాదరావు, జోనల్ మేనేజర్ మజ్జి సత్యనారాయణ, బ్యాంకు మేనేజర్ మరియు అధికృత అధికారి అంబటి మధు, విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ సంప్రదింపుల కమిటీ సభ్యులు కంచి వెంకటరావు, రేఖ తౌడు, వంగ పండు సత్యనారాయణ ల సమక్షంలో బుధవారం గృహ రుణం పొంది సకాలంలో తిరిగి చెల్లింపుల్లో విఫలము అయిన బండారు లక్ష్మి బండారు శ్రీనివాసరావు లు హామీగా ఇచ్చిన విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం కోమటిపల్లి గ్రామపంచాయతీ కోమటిపల్లి గ్రామం పూడి వీధిలో గల ఇల్లును వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో రాయపరెడ్డి ప్రవళిక ఆథరైజ్డ్ వ్యక్తి కందికుప్ప శ్రీనివాసరావు, మరియు బొత్స కనకరాజు ఇరువురు వేలంపాటలో పాల్గొని అధిక మొత్తంలో మూడు లక్షల 70 వేలకు అధిక వేలంపాట పాడి గృహమును దక్కించు కున్నాడు. విశాఖపట్నం బ్యాంక్ నిబంధనల ప్రకారం అధిక మొత్తంలో వేలంపాటలో పాడిన రాయపు రెడ్డి ప్రవళిక ఆథరైజ్డ్ వ్యక్తి కందికుప్ప శ్రీనివాసరావు కు ఇల్లును ఖరారు చేశారు. బ్యాంకు చెల్లించవలసిన డబ్బులు 15 రోజుల్లో చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జోనల్ మేనేజర్ మజ్జి సత్యనారాయణ తెలియజేశారు. 15 రోజుల్లోపు బ్యాంకు చెల్లించవలసిన వేలంపాటలో పాడిన డబ్బులు చెల్లించని పక్షంలో కట్టిన 25శాతం డబ్బులు తిరిగి చెల్లించబడవని మరల వేలం ప్రకటన చేస్తామని తెలిపారు.

బాల్యవివాహాలు ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవు

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ జాగాన విజయలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి : బాల్య వివాహాలతో అనేక అనర్థాలు అనుభవించక తప్పదని ఐసీపీఎస్ సిడిపిఒ జాగాన విజయలక్ష్మి అన్నారు. మండలం కోమటిపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలతో ఎదురయ్యే పరిణామాలు, చిన్నారులపై జరిగే లైంగిక దాడులపై విద్యార్థినిలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో సిడిపిఓ జాగాన విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటి నుంచే బ్యాడ్ టచ్, గుడ్ టచ్ గురించి అటు కుటుంబ సభ్యులు, ఇటు ఉపాధ్యాయులు నేర్పించాలని సూచించారు. ప్రేమ, దోమ అంటూ చిన్న వయస్సులోనే పెళ్లి చేసుకోవడం వల్ల శారీరక ఎదుగుదల లేక గర్భందాల్చి ప్రాణాలమీదికి తెచ్చుకోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థినిలు నైతిక విలువలతో కూడిన విద్యపై దృష్టి సారించి మంచి ఉద్యోగాలు సాధించి కుటుంబానికి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అమ్మాయికి 21 సంవత్సరాలు, అబ్బాయిలకు 23 ఏళ్లు వచ్చే వరకు పెళ్లిళ్లు చేయకూడదని కోరారు. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా శిక్షార్హులు అవుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్స్ ఎస్.ప్రభావతి. అంగన్వాడి కార్యకర్తలు రెడ్డి ఈశ్వరమ్మ, వెలమల మంగమ్మ భవాని, వాకాడ ఇందిరా, ఎం.శుభలక్ష్మి హెచ్.ఎమ్., స్కూల్ లేడీ టీచర్స్.అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

ఢిల్లీ ధర్నాలో ఎంపీ, ఎమ్మెల్యే

విశాలాంధ్ర-డెంకాడ: ఏపీలో జరుగు తున్న దారుణాలకి నిరసనగా ఢిల్లీలో బుధవారం జంతర్‌మంతర్ వద్ద వైసీపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ధర్నా కార్యక్ర మంలో పాల్గొన్న నెల్లిమర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లానా చంద్రశేఖర్ రావు,ఇ ఇతర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-గజపతినగరం: మండలం లోని కెఎస్ఆర్ పురం గ్రామంలో ఏడీఏ కె మహరాజన్, మండల వ్యవసాయ అధికారి ని సిహెచ్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రమీల జోత్స్న అర్హులైన కౌలు రైతులతో కలసి గ్రామంలో గల యూబీఐ బ్యాంక్ ను సంప్రదించి మేనేజర్ నాగార్జునకు తమ యొక్క సర్వీస్ ఏరియా గ్రామాలలో అర్హులైన కౌలుదారులకు తప్పక పంట రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. ఇప్పటికీ రెవెన్యూ అధికారులు ద్వారా అందించిన సిసిఆర్సి రైతులు జాబితా వ్యవసాయ శాఖ వారు బ్యాంకులకు అందించారు. కావున కౌలుదారులు బ్యాంకులను సంప్రదించి పంట రుణాలు పొందవలసిందిగా కోరారు.

విమానాశ్రయ వరద నీటికి సమీప గ్రామాలు జలమయం

మట్టా అయ్యప్ప రెడ్డి

విశాలాంధ్ర-భోగాపురం: గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నిర్మాణంలో ఉన్న విమానాశ్రయం నుండి భారీగా వరద నీరు సమీప గ్రామాలను ముంచెత్తుతుందని జనసేన నాయకుడు మట్టా అయ్యప్ప రామకృష్ణ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా గూడెపువలస, దల్లిపేట, రెడ్డి కంచేరు గ్రామాలు, పొలాలలోకి విమానాశ్రయ వరదనీరు భారీగా చేరుతుందన్నారు. దీనివల్ల ఈ గ్రామాల ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారన్నారు. విమానాశ్రయ నిర్మాణ సంస్థ అయిన జిఎంఆర్ ఈ విషయంపై దృష్టి సారించాలని కోరారు. నీటి మళ్లింపు కోసం ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలన్నారు. కాలువలు త్రవ్వించి వరద నీరు గ్రామాలను ముంచెత్తకుండా చూడాలని కోరారు.

విశాలాంధ్ర ➤ విజయనగరం
పేజీ : 2
గురువారం 25, జులై 2024

గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా...

వాహనాలు తనిఖీ చేస్తున్న వల్లంపూడి ఎస్సై

విశాలాంధ్ర-వేపాడ: ప్రస్తుతం రాష్ట్రంలో యువత గంజాయి మత్తుకు బానిసై జీవితాలను సర్వనాశనం చేసుకోవడతో జిల్లా ఎస్పీ, డి.ఎస్.పి, ఆదేశాల మేరకు గంజాయి రవాణా పై ప్రత్యేకంగా ఉంచాలని తదుపరి ఆదేశాలతో వాహనాలను తనిఖీ చేయడం జరిగిందని వల్లంపూడి ఎస్సై కే. రాజేష్ తెలిపారు.ఈ మేరకు బుధవారం సోంపురం కూడలిలో వాహనాల తనిఖీ చేపట్టగా ఏటువంటి రికార్డులు లేకుండా నడుపుతున్న వాహనాలకు జరీమానా విధించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వల్లంపూడి సిబ్బంది పాల్గొన్నారు.

బడ్జెట్ లో ప్రాధాన్యతపై హర్షం

మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు

విశాలాంధ్ర-డెంకాడ: ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం వెనుకబడిన ప్రాంత నిధులకింద ఉత్తరాంధ్ర, ప్రకాశం మరియు రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక గ్రాంట్స్, అమరావతి రాజధాని నిర్మాణం కొరకు రూ.15వేల కోట్లు కేటాయించినందుకు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన నెల్లిమర్ల నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర్ రావు, డెంకాడ మండలం మాజీ జడ్పిటిసి పతివాడ అప్పల నారాయణ మండల పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణీరాజు పాల్గొన్నారు.

ఎస్.కోట మండలంలో భూగర్భ జలాల తనిఖీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: జిల్లా భూగర్భ జలాలు జలగననశాఖ ఆధ్వర్యంలో ఎస్.కోట మండలంలో భూగర్భ జలాలపై అధికారులు తనిఖీలు నిర్వహించారు. విజయనగరం జిల్లాలో శృంగవరపుకోట మండలం యందు మండల రెవెన్యూ అధికారి వారి కార్యాలయ ప్రాంగణంలో ఉన్న భూగర్భ జల నిర్ధారణ యంత్రం (ఫీజోమీటర్) యందు తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీలలో శృంగవరపుకోట మండలం వ్యాప్తంగా భూగర్భ జలాలు పుష్కలంగా ఉన్నట్లు జిల్లా భూగర్భ జలాలు, జన గణన శాఖ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ తెలియజేశారు. భూమి నుండి వన్ పాయింట్ ఎయిట్ మీటర్ల లోనే నీరు ఉందని అయితే ఎనిమిది మీటర్ల వరకు నీరు ఎక్కడైతే ఉంటుందో ఆ ప్రాంతం భూగర్భ జలాలలో సురక్షితంగా ఉంటుందని చెప్తూ ఎస్ కోట మండల పరిధిలో రాబోయేకాలంలో ఏ విధమైన నీటిఎద్దడి ఉండదని తెలియజేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు గృహ అవసరాలు నిమిత్తం నీటిని వృధా చేయకుండా కావలసినంత వరకు మాత్రమే వాడుకోవాలని తద్వారా భవిష్యత్తు తరాల వారికి మనం నీటి కొరత లేకుండా చూడవచ్చునని కొనియాడారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-రామభద్రపురం : మండలంలోని ముచ్చర్లవలస గ్రామానికి చెందిన నడగాన సురేష్ 24 సం, బుధవారం అతని ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని స్థానిక ఎస్సై జ్ఞాన ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం సురేష్ బంధువులు పనిమీద పార్వతిపురం వెళ్లారు. తిరిగి బంధువులు ఇంటికి వచ్చి చూడగా లోపల గడి పెట్టి ఉండడంతో అనుమానం వచ్చి అతని సోదరుడు వెనకవైపు నుంచి తలుపుకు ఉన్న రంధ్రం నుంచి చూడగా సురేష్ వేలాడుతూ కనిపించాడని అన్నారు. ఇరుగు పొరుగు వారి సహాయంతో తలుపులు బద్దలు కొట్టి ఇంటి లోపలికి వెళ్లి చూడగా మీద ఉన్న ఇనుప కమ్మి కు చీరతో మెడకు చుట్టుకుని ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. సురేష్ తండ్రి రమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

ఉన్నత విద్యతో భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

హోంగార్డు పిల్లలకు మెరిట్ స్కాలర్షిప్ లను అందజేత

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఇటీవల 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి ప్రతిభ కనబర్చి, మంచి మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించిన హెూంగార్డ్సు పిల్లలకు మెరిట్ స్కాలర్ షిప్ లను జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఐపిఎస్ గారు జూలై 24న జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - ఉన్నత విద్యతోనే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని, అందుకు తగిన విధంగా విద్యార్థులు శ్రద్ధ, క్రమశిక్షణతో తమ చదువులను కొనసాగించి, మంచి ఫలితాలను సాధించాలన్నారు. చదువుని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని, ఉపాధ్యాయుల సహకారంతో ఎప్పటికప్పుడు తమ సందేహాలను నివృత్తి చేసుకొనేందుకు ప్రయత్నించాలన్నారు. మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకొని, ఉన్నత స్థానానికి చేరుకొనేందుకు కృషి చేయాలని, తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థులకు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఐపిఎస్ గారు సూచించారు. హెూంగార్డ్సు సంక్షేమానికి కృషి చేస్తానని, పోలీసు సిబ్బంది వలే హెూంగార్డ్సు కూడా అనేకమైన పోలీసు విధులను ఎంతో సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ, పోలీసు శాఖకు వెన్నుముఖగా నిలుస్తున్నారన్నారు. జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న హెూంగార్డ్సు పిల్లల్లో 2023 2024 విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడిట్ ప్రధాన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి, ఉత్తమ ఫలితాలు సాధించిన 15మంది విద్యార్థిని, విద్యార్థులకు వారు సాధించిన మార్కుల ఆధారంగా మెరిట్ స్కాలర్ షిప్లను మంజూరు చేసామని తెలిపారు.

శ్రీ కోట సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద అన్నసమారాధన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలోని రామానాయుడు రోడ్డులో వేంచేసియున్న శ్రీ కోట సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద బుధవారం అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. గతవారం జరిగిన అమ్మ వారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు ముగింపు కార్యక్రమంలో భాగంగా ఈ అన్నసమారాధన కార్యక్రమం నిర్వ హించారు. ఆలయ ధర్మకర్త ఒబ్బిలిశెట్టి రాంజీ ఈ అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా అనవాయితీ ప్రకారం ఉత్సవాలు ముగింపు సందర్భంగా అన్న సమారాధన నిర్వహిస్తామన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మ వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు శ్రీనివాస శర్మ, అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఒబ్బిలిశెట్టి ఏడుకొండలు, పేర్ల సీతారామయ్య శెట్టి, కె.వి.ఆర్.కోటేశ్వరరావు, వజ్రపు నర్సింగరావు, బొడ్డు కృష్ణ, ఆకి సూర్య ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

వంగర ఏఎస్ఐగా ప్రసాద్

విశాలాంధ్ర-వంగర: స్థానిక పోలీస్ స్టేషన్ ఏఎస్ఐగా వి. ప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. చీపురుపల్లి పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు బదిలీ పైవచ్చారు.ఈ రోజువిధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని వెల్లడించారు. 15 ఏళ్ల క్రితం వంగర పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించానని, పదోన్నతి పై ఇక్కడికి రావడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.

కేంద్ర బడ్జెట్లో ఏపీకి సముచిత స్థానం కల్పించడం హర్షణీయం

జనసేన నియోజక వర్గ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు

విశాలాంధ్ర-వేపాడ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఏ.పీ.కి వరాల జల్లు కురిపించిన ప్రదాని నరేంద్ర మోదికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి ,అందుకు కృషి చేసిన చంద్ర బాబుకు,పవన్ కళ్యాణ్ కి జనసేన పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఏపీ అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సహాయం పోలవరం పూర్తికి ఆర్థిక సహాయం రాష్ట్రములో వెనుకబడి ఉన్న రాయలసీమ ,ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదల చేస్తామని ప్రకటించడం, విభజన చట్టం హామీలన్నీ అమలుకు పరిశ్రమల ఏర్పాటుకు, విశాఖ చెన్నై,ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణానికి ఆర్థిక, సంవత్సరంలో అవసరాన్ని బట్టి అదనపు నిధులు కేటాయిస్తామని,నీరు విద్యుత్ ,రైల్వే,రోడ్డు,రంగాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని చెప్పడంపై ఎస్.కోట జనసేన సీనియర్ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు కేంద్రానికి దన్యవధాలు తెలిపారు.

బడ్జెట్ అన్ని రాష్ట్రాలకు, అన్ని వర్గాల ప్రజలకు అనుకూలం

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమంచి సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం హయాంలో మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రాష్ట్రాలకు అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైనదన్నారు. అనంతరం విజయనగరం అసెంబ్లీ కన్వీనర్ ఇమంది సుధీర్ మాట్లాడుతూ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రాష్ట్రాలకు, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి అనుకూలమైనదిగా ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు. భారత ప్రధాని నరేందర్ మోడీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రిగా భారత ఆర్థికమంత్రిగా పేరు నమోదు చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా యువమోర్చా అధ్యక్షులు పిల్లా నవీన్, జిల్లా బిజెపి ఓబీసీ ఉపాధ్యక్షులు గిడిజాల అప్పలనాయుడు, నెల్లిమర్ల అసెంబ్లీ కన్వీనర్ బూర్ల శ్రీధర్, జిల్లా సెక్రెటరీ నీలాపు దేవి, సోము మహేష్, వెస్ట్ మండల అధ్యక్షులు పసుపునాటి గిరిబాబు, రూరల్ మండల అధ్యక్షులు కంది సీతారాం, యువమోర్చా నాయకులు గిరీష్కుమార్, రమణ తదితరులు పాల్గొన్నారు.

నేడు అన్నంరాజుపేటలో గ్రామ సందర్శన

విశాలాంధ్ర-జామి: మండలంలోని అన్నంరాజుపేటలో గురువారం గ్రామ సందర్శన నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో వి.తిరుమలరావు తెలిపారు. ఈకార్యక్రమానికి అన్ని శాఖల మండలస్థాయి అధికారులు తప్పకుండా పాల్గొనాలని సూచించారు. గ్రామ సందర్శనలో భాగంగా ముందుగా గ్రామసభ నిర్వహించి గ్రామంలోని సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామంలో పర్యటించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

దోమల నివారణకు గంబుషియా చేపలు చెరువులో విడుదల

విశాలాంధ్ర-వేపాడ: ప్రస్తుతం సీజన్ వర్షాకాలం కావడంతో దోమల బెడద ఎక్కువ అవుతుందని తద్వారా దోమల నివారణకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల ద్వారా గంబుషియా చేపలను చెరువులో వేయడం జరుగుతుందని పి.హెచ్.సి వైద్యాధికారిణి ఏ.ధరణి తెలిపారు.ఈమెరకు బుధవారం మండలంలోని వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వేపాడ వల్లంపూడి, ఆకుల సీతంపేట, కుమ్మపల్లి దబ్బిరాజుపేట, నీలకంఠ రాజపురం గ్రామాల్లో గల చెరువులలో దోమలను నివారించేందుకు గంభూసియ చేప పిల్లలను విడుదల చేశారు. అలాగే దోమల నుండి ఉత్పత్తి అయ్యే లార్వాను నియంత్రించడం జరుగుతుందని, దోమల జీవితచక్రంలో గుడ్డు, లార్వా, ప్యూపా,దశలు నీటిలో ఉండే దోమలు వృద్ధి చెందుతాయని వాటిని నివారించేందుకు ఈ గంభూసీయా చేపపిల్లలను చెరువులలో విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఓ ఆంజనేయులు,వేపాడ పి.హెచ్. సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అనాధలకు అండగా వికె ట్రస్ట్

రూ.లక్ష విలువచేసే 15 సైకిళ్ల పంపిణీ

విశాలాంధ్ర-బాడంగి : స్థానిక బాడంగి జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతూ దూరప్రాంతాలనుండి పాఠశాలకు వస్తున్న అమ్మా,నాన్న లేని ఆర్ఫాన్, సెమీ అర్ఫాన్ విద్యార్థులకు అమెరికాలో స్థిరపడ్డ రెళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసుధైక కుటుంబం ట్రస్ట్ తరపున ఒక లక్ష రూపాయలు విలువైన 15 సైకిళ్లను వి.కె ట్రస్ట్ ప్రతినిధి సత్యకుమార్ చేతుల మీదుగా బుధవారం అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి.కె ట్రస్ట్ ప్రధానంగా వెనుకబడిన ప్రాంతాలలో అనాథ విద్యార్థుల చదువు కొనసాగేలా,వారు ఉద్యోగంలో చేరే వరకు ఆర్థికంగా చేయుతనందిస్తుందని, విద్యార్థుల కళలు కన్న మంచి జీవితాన్ని సొంత తల్లిదండ్రులులా చేయుతనందిస్తుందన్ని అన్నారు. పూర్వం కాకినాడ, శ్రీకాకుళం జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేశామని అందరి సహకారంతో మరిన్ని మంచి పనులు చేయటానికి ఎప్పుడూ వి కె ట్రస్ట్ సహకరిస్తుందని అన్నారు. ఈ కార్య క్రమం బాడంగిలో నిర్వహించటానికి ప్రధాన కారణం ప్రత్యేక ఉపాధ్యా యుడు కొల్లి ఈశ్వ రరావు పాఠశాలలో దివ్యాంగులకు చేపడుతున్న సేవా కార్యక్రమాలు సోషల్ మీడియాలో చూసి ఇదే పాఠశాలలో అమ్మా,,నాన్న లేని అనాధ పిల్లలు 40 మంది ఉన్నారని తెలిసి సైకిల్స్ పంపిణీ చేయటం జరిగింది.ఆర్థికంగా కూడా సాయం చేయటం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1మరియు 2 రాజేశ్వరి, లక్ష్మణ దొర హెచ్.ఎం దత్తి సత్యన్నారాయణ, సునీల్,ఉమామహేష్, ఉపాధ్యాయులు, రమేష్, ప్రసాద్, రామారావు విద్యార్థులు వారి సంరక్షకులు పాల్గొన్నారు. వి కె ట్రస్ట్ వారికి హెచ్ఎం విద్యార్థులు,స్కూల్ స్టాఫ్ ధన్యవాదములు తెలిపారు.